# తనికెళ్ళ భరణి



# మూడు రాత్రులు

అది చల్లనిరాత్రి!

పిటీగవక విద్యుత్కాంతితో పగల్లాగేఉంది.

ఆ మూడంతస్తుల హోటల్లో పదమూడో నంబర్ గదిలో మంచంమీద కూర్చుని దిండు ఒళ్ళోపెట్టుకుని బూతుపుస్తకంలోని బొమ్మలు చూస్తో మధ్య మధ్య విస్కీసిప్ చేస్తున్నాడు వర్మ.

ఫ్యాను తిరుగుతోంటే క్యాలెండర్ లోని గుడలిప్పుకున్న ఆడబొమ్మ టపటపలాడుతూ డాన్సు చేసోంది.

వర్మ చెప్పుకోదగ్గ అందగాడు కాకపోయి నప్పటికీ కండలుతిరిగిన "కుర్రాడు" కనికే 'బేబీ' వర్మని లౌ చేసింది.

వర్మ గ్లాసుని టేబిల్ మీద పెట్టి పుస్తకం మంచంమీద పారేసి కిటికీదగ్గిరకొచ్చి కిందకి చూశాడు

బేబీ రానందుకు వర్మకి మహాచిసుగ్గావుంది. కొంపదీసి వాళ్ళ 'డాడీ' ఏమైనా పసిగట్టాడా? నో నో.... బేబీ చాలా తెలివిగలది...., వొచ్చేస్తుంది అని గొణుక్కున్నాడు.

టైంచూసుకున్నాడు పావుతక్కువపది...., మళ్ళీ మంచంమీద కూర్చుని పకోడీముక్కనో దాన్ని నోట్లో వేసుకున్నాడు

బేబీ లక్షాధికారి సుందరరావుగారి ఏకైక పుత్రిక

**లైట్లు ఆరిపోయాయ్....సినిమా మొదలైంది ఈసారి మెల్లిగా చెయ్యి నొక్కాడు. నరాల్లో రక్తం వేడిగా పరిగెత్తుతోంది బేబీకి. చెయ్యి లాక్కోవాలనిపించినా అప్పర్నే బావుందనిపించింది. అలా ఎంత సేపు గడిచిందో అతను చటుక్కున ముందుకువొంగి. ఆమె చేతిమీద ముద్దెట్టుకున్నాడు.**

బేబీ అసలు పేరు 'కిరణ్మయి' అయినా వళ్లడాటీ దగ్గర్నించి వర్మదాకా బేబీ అనే పిలుస్తారు.

బేబీ అంటే వయసులో మరీ పసికేంకాదు పద్దెనిమిదేళ్ళుంటాయి కొంచెం నల్లగా వుంటుంది (కానీ వాళ్ళనాన్న దాన్ని లక్ష్మీకళ అంటారు ) బేబీచూపులు పిచ్చసెక్సీగా వుంటాయి.

బేబీకి "మాక్సీ" అన్నా ఓకెన్ అన్నా...., ఎవరినైనా తిట్టడంఅన్నా డబ్బు ఖర్చుపెట్టడం అన్నా .. టామీఅన్నా.... వర్మన్నా ఇష్టం

వర్మగూడా కొద్దిగా ఉన్నవాడే (అందుకే ఉద్యోగాలూ అవీ అంటే అతనికి అయిష్టం ) రోజుకో డ్రస్మార్చి రోజుకో అమ్మాయితో 'బులెట్' మీద తిరుగుతో వుంటాడు

అసలు బేబీ వర్మనెలా 'లౌ' చేసిందో మీకేమైనా తెలుసా?

ఓసారి సంగీత్ లోగాబోలు ఏదో ఇంగ్లీష్ సినిమాకని చారులతతో కలిసివెళ్ళింది బేబీ.

అక్కడ కనపడ్డాడు వర్మ!

"అబ్బ!.... ఏం హాండ్సమ్‌గా ఉన్నాడే" అంది చారులత

బేబీ అప్రయత్నంగా చూసింది. స్టాండ్

వేపిన మోటర్ సైకిల్ మీద అటోకాలూ ఇటో కాలూ వేసి మాంచి దర్జాగా కూర్చుని పిగరెట్ కాలుస్తున్నాడా 'హాండ్సమ్' కుర్రాడు.

అతనూ బేబీనేచూస్తూ ముందు చిన్నగా నివ్వాడు.... తర్వాత తమాషాగా కన్ను కొట్టాడు.

అంతే! ఆ చూపు బేబీ గుండెల్లోంచి దూసు కెళ్ళిపోయింది. ఒక్కసారి ఒళ్ళు జల్లుమంది

అది బేబికి (వయస్సొచ్చాక) ఫస్ట్ఎక్స్పిరియన్సు

అంతా లైన్లోనిలబడి ఉన్నారు

బుకింగ్ కౌంటర్ లో లైట్లు వెలిగాయ్.

లైన్లో తోపుడు మొదలైంది.

ముందు దూరుతున్నవాళ్ళని పోలీసులులాగి అవతలపారేస్తున్నారు.

ఆ కుర్రాడు పదిరూపాయలనోటు తీసు కొచ్చి బేబీ చేతికిచ్చాడు.

'ఇఫ్ యూ డోంట్ మైండ్.... ఒకటి' అన్నాడు.

బేబీ తీసుకోనా అన్నట్లు చారులత కేసి చూసింది.




చారులత ఆ కుర్రాడికేసి చూస్తూనే తీసు కోవే పాపం!' అంది.

బేబీ మూడుటికెట్లు తీసుకుని ఒకటి ఆ కుర్రాడికిచ్చింది

"థాంక్ యూ సోమచ్...." అంటూ మోటర్ సైకిల్ తీసుకుని స్టాండ్ వైపుకి పోయా డతను.

"మొత్తానికి నువ్వు లక్కీ-ఫెలోవి" అంది చారులత సీట్లో కూర్చుంటూ.

బేబీ కోపంగా చూసిందిగానీ గుండెల్లో అప్పుడే ఏదో దడ ప్రారంభమయింది

అడ్వర్టయిజ్ మెంట్లు వేస్తున్నారు....

పక్కన ఖాళీసీటు....

న్యూస్ అవుతోంది....

పక్కన ఖాళీసీటు....

ట్రైలర్స్ చూపిస్తున్నారు....

పక్కన ఖాళీసీటు ...

సినిమా మొదలైంది....

అతనొచ్చి పక్కసీట్లో కూర్చున్నాడు.... అతనిదగ్గర కమ్మటి కళ్ళీవాసనేస్తోంది.

"ఏయ్!.... అతనొచ్చాడే.... అంటూ మెల్లిగా చారులతచెవిలో చెప్పింది బేబీ....

"ఎంజాయ్!.... "అంటూ కాలునొక్కి సినిమాకేసి చూస్తోంది చారులత.

పావుగంట గడిచింది.

బేబీ కాలుని తగిలీ తగలనట్టు అతని కాలుంది....

అరికాళ్లో వెచ్చటిసెగ మొదలైంది బేబీకి మెల్లిగా అతను బొటనువేలితో కాలురాస్తు

న్నాడు....

తీసేద్దామనుకుంది బేబీ.... కానీ తియ్యలేక పోయింది.

సినిమాలో హీరోయిన్ స్నానం చేస్తోంటే లోపలికి దూసుకొచ్చాడు హీరో.... హీరోయిన్ కెవ్వున కేక వేద్దామనుకునే లోపల పొదివి పట్టుకుని గట్టిగా ముద్దెట్టుకున్నాడు హీరో.

బేబీకి అతని భుజాలు వెచ్చగా తగులుతున్నాయి.

మొహంమీద చిరుచెమట బయలుదేరింది బేబీకి....

అతనింకా మృదువుగా బేబీ కాలు రాస్తూనే వున్నాడు.

ఇంట్రవెల్ అయింది.

అతను సిట్లోంచే కూల్‌డ్రింక్ వాణ్ణి పిల్చి "తీన్ దేవ్" అన్నాడు

బేబీకి సడన్‌గా తను చిల్లర డబ్బు అతనికి ఇవ్వలేదని గుర్తొచ్చి, పర్సులోంచి తీసి అతనికి ఇచ్చింది.

అతను బాటిల్ అందించాడు

"నో థాంక్స్" అంది

"పరేం ఫర్లేదు మీరిందాకా టికెట్ తీసి ఇవ్వలేదూ! కమాన్ హవిట్ . ఇంకో సీసా చారులతకు అందించాడు.

మెల్లిగా స్ట్రాతో పీలుస్తోంది బేబీ... కూల్‌డ్రింక్ ఇంత బాగా ఎప్పుడూ లేదు అనుకుంది.

అంతా సీసాలు తిరిగి ఇచ్చేశారు.

లైట్లు ఆరిపోయాయ్... సినిమా మొదలైంది

ఈసారి మెల్లిగా చెయ్యి నొక్కాడు.

నాల్లో రక్తం వేడిగా పరిగెత్తుతోంటే బేబీకి చెయ్యి లాక్కోవాలనిపించిన ఆ స్పృశ్శే బావుందనిపించింది

అలా ఎంత సేపు గడిచిందో....

అతను చటుక్కున వంగి చేతిమీద ముద్దెట్టుకున్నాడు

నరాలు తెగిపోయినట్టనిపించి చెయ్యి లాగేసుకుంది బేబీ .. పెదాలు వణుకుతున్నాయ్....

'ది ఎండ్'...

సినిమా వొదిలేశారు.

అంతా బయటికొచ్చాక వెళ్ళిపోతూ. "మీ అడ్రసు" అన్నాడతను.

బేబీ ఫోన్ నంబర్ చారులత చెప్పింది

"సి యూ" మోటర్ సైకిల్ కిక్ కొట్టి రయ్యిన వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి కల్లో బేబీకి ఆ కుర్రాడే గుర్రం మీద రాజకుమారుడిలా అదే నవ్వు.... అవే చిలిపిచూపులు .. మొహం కప్పేసుకుని సిగ్గుపడిపోయింది బేబీ రాత్రంతా

ఇంతకీ అతని పేరేమిటో.... అయ్యో ...! అడగడమే మర్చిపోయాను తనని తను తిట్టుకుంది బేబీ

తెలారగట్ట ఫోన్ మ్రోగింది బేబీ బెడ్ రూంలో.

కళ్ళు మూసుకునే తీసి "హలో!" అంది బద్ధకంగా

"హలో నేను శర్మని... హూవ్వార్ యూ" అంది అవతలి కంఠం

"ఎవరూ....?"

"నేను శర్మని నిన్న థియేటర్ లో.... ఇంతకీ మీ పేరు?"

అతనే! ఒక్కక్షణం సిగ్గనిపించింది....

"బేబీ!"



నిద్ర

డాక్టర్ దగ్గరకెళ్ళాడు బాబు.

"డాక్టర్ గారూ! చదువుతూంటే నిద్ర వస్తోంది. కానీ పడుకుంటే నిద్ర రావడం లేదు. నాకేదైనా మందు చెప్పండి...." అన్నాడు.

"ఒకటే మందు. చదువుతూ పడుకోవడమే!" చెప్పాడు.

—టి వెంకట్రావు (బాపట్ల)

"ఓ స్టిల్ యూ ఆర్ బేబీ: గుడ్ ఈవినింగ్ ఫైవ్‌థర్టీకి అశోకాకి రండి. రవీంద్రభారతి పక్కన మీ కోసం వెయిట్ చేస్తా!" సమాధానం కోసం ఎదురుచూడకుండానే ఫోన్ పెట్టేశాడు.

అయితే బేబీ టంచన్‌గా అయిదున్నరకి అశోకాకి వెళ్ళడం, అక్కడ్నించి మళ్ళీ సినిమాకెళ్ళడం.... అలా అలా వారి ప్రేమ క్షణక్షణాభివృద్ధి చెంది ఇదిగో ఇక్కడాగింది.

ఇవాళ శర్మ పుట్టినరోజు(ట)

అందుకే రాత్రి రమ్మని మరీమరీ చెప్పాడు.

"టక్.... టక్...."

తలుపు తీశాడు శర్మ.

ఎదురుగుండా తెల్లటి చీర జాకెట్టుతో మల్లెతీగలా బేబీ....!

'మెనీ హాపీ రిటర్న్స్" అని ప్యాకెట్ అందించింది.

లోపలికి రానిచ్చి తలుపేసి, "ఇంతేనా!" అన్నాడు.

"ఇంకా ఏం కావాలి?"

వంగి పెదాలమీద ముద్దెట్టుకున్నాడు.

"ఛీ! మందువాసన బాబూ!" అంది పెదాలు తుడుచుకుంటూ.


"నువ్వుగూడా కొడతావేమిటి?"

"చాల్లే!"

"ఏమిటింత లేటు"

"అక్కడ డాడీ ఒకటే గోల. రాత్రిళ్ళు బయటకెళ్ళద్దని. చారులత పుట్టినరోజని అబద్ధంచెప్పి ఆటోలో వొచ్చా!" అంది

అలాకాదు!





### పది పైసలు

"బాబూ! నాలుగు రోజులనుంచీ తిండిలేదు. ఓ పదిపైసలిప్పించండి" అడిగాడు రాజయ్యని.

"పదిపైసలతో నీ ఆకలి తీరుతుందయ్యా?" అడిగాడు రాజయ్య.

"ఆకలి తీరదుగాని, ఎంత బరువు తగ్గానో చూసుకుంటానయ్యా!" అన్నాడు బిచ్చగాడు.

—కె. జయకృష్ణ (సిద్ధిపేట)

కూర్చుంటూ.

"ఇవాళ రానని ఫోన్ చెయ్యి" అన్నాడు వర్మ బేబీ కళ్ళల్లోకి చూస్తూ.

"మైగాడ్! ఇంకేవన్నా వుందా!"

"నో నువ్వు ఇవాళ్ళంతా ఇక్కడే ఉంటున్నావు" అన్నాడు నొక్కి నొక్కి పలుకుతూ.

"వద్దు వర్మా ప్లీజ్! నేను తొందరగా వొచ్చేస్తానని చెప్పొచ్చాను"

"వెళ్ళడానికి వీల్లేదు" అన్నాడు

వర్మ కళ్ళు దివిటీల్లా వెలుగుతున్నాయ్.... పెదాల్ని పళ్ళతో కొరుక్కుంటున్నాడు.

"నాకు భయంగా ఉంది"

"డోంట్ వరీ డియర్" గట్టిగా కావలించుకుని అన్నాడు

అతని శ్వాస బేబీ మెడని కాల్చేస్తోంది.

మెల్లిగా పెదాల్ని పళ్ళతో పట్టుకుని కొరికేస్తున్నాడు వర్మ.

నో ...నో" అని చెప్పామనుకుంటోంది బేబీ ... కానీ మాట పెగిలిరావట్లేదు గబుక్కున బేబీని ఎత్తుకువెళ్ళి బెడ్ మీద పారేశాడు.

బేబీ భయంతో కళ్ళు మూసుకుంది.

స్విచ్ ఆర్పేశాడు వర్మ!

* * *

అదొక వెన్నెలరాత్రి!

డాబామీద టేబుల్ లైటు వేసి చదువుకుంటున్నవాడల్లా పుస్తకంమూసి ఓ మాటు పెరట్లోకి తొంగిచూశాడు ప్రసాద్.

వొంగి ముగ్గులేస్తోంది మల్లి.

వెన్నెట్లో మల్లివేసిన ముగ్గులు వెండి పాముల్లా మెరుస్తున్నాయ్.

మెల్లిగా చప్పట్లు కొట్టాడు.

తలెత్తి డాబాపైకి చూసింది మల్లి "ఏంది. బాబూ"

"అమ్మా.... టీ ఇస్తానంది అయిందేమో చూసి వస్తా"

ముగ్గు డబ్బా గూట్లోపెట్టి తొట్టి దగ్గరికెళ్ళి చేతులు కడుక్కుని చీర కొంగుకి తుడుచుకుంటూ వంటింటివేపు కొచ్చి "బాబుకి చాయంట" అంది.

"ఇప్పుడు నేను లేవలేనే.... ఇదిగో ఆ ఫ్లాస్కులో వుంది తీసికెళ్ళు.... అన్నట్టు మరచెంబులో నీళ్ళుగూడా ఉన్నాయ్.. తీసికెళ్ళియ్యి ....అంది సుభద్రమ్మ పరుపుమీద పక్కకి వత్తిగిల్లుతూ. ఫ్లాస్కు మరచెంబూ తీసుకుని తలుపు దగ్గరికేసింది మల్లి.

"ఓసేయ్!....నిన్నే రాత్రి చలేస్తే కింద కొచ్చెయ్యమను బాబుని జలుబు చేస్తుంది.... రేపునువ్వు పెందరాళేగా.... బాయిలరుతో మాటి ....వినిపించిందా"

"ఆఁ ...గట్లనే" మేడమెట్లు ఎక్కవచ్చింది మల్లి.

"ఆ టేబుల్ మీద పెట్టు"



ఆనందంగా వ్రాయుటకు!

బ్రిల్

సిరాతో

IS.1221

అద్భుతమైన 8 రంగులలో




Bril INKS

బ్రిల్ గమ్, బ్రిల్ పేస్ట్,
బ్రిల్ స్టాంప్ ప్యాడ్స్

ఇండస్ట్రియల్ రిసర్చి
కార్పొరేషన్
బెంగుళూరు-560 055 మరియు
మద్రాసు-600 041.

ADWAVE/IRC/1857/TEL

మీరు మెచ్చే నవలలు

పోల్కంపల్లి రాజ్యలక్ష్మి

మౌనగీతం ...... 10.50
కళ్యాణరేఖ ...... 8.00
ప్రేమసంగీతం ... 7.00
చెదిరిన మేఘాలు .. 6.50
ఓప్పులు రవళింది ... 6.25
జీవన చక్రం ..... 4.00

యామినీ సరస్వతి

ఎలమావి తోట .... 12.50
జాలి లేని దేవుడు .. 6.50

దెక్కే రథ

మేడ్ ఫర్ ఈచ్ అదర్ 6.00
రంగుల బొమ్మలు .. 9.00
వంశ వృక్షం ...... 10.00

మోచర్ల జయశ్యామల

ప్రియబాంధవి .... 9.00
కళ్యాణి ........ 7.00
అనుబంధాలు .... 7.50
ప్రేమాలయం .... 7.00
మిసెస్ శారద ..... 5.50
అందని అదృష్టం 5.00
వెలుగుతీరం .... 5.00
ఇంద్రధనుస్సు .... 6.00
చీకటి చెట్టున వెన్నెల పూలు 6.75

జయంతి పబ్లికేషన్స్
ఏలూరు రోడ్
విజయవాడ-2

SUVARNA

"పలిగిట్టబె డ్డె.... కిందికిరమ్మన్నదమ్మ...." అంటూ మగచెంబూ ఫ్లాస్కూ కింద పెట్టి పోబోయింది మల్లి

"ఉండుండు కొంచెం టీ తాగిపోదువ్ గాని" అంటూ ఫ్లాస్కు మూతతీసి గ్లాసులోకి కొంత టీ వొంపాడు ప్రసాద్.

"వద్దయ్యా పోతె మల్లి మాయమ్మ సూస్తా వుంటుంది"

"పోదువుగా నిలేవే.... తీసుకో" అంటూ టీ గ్లాసు ఇస్తూ మల్లి వేళ్లు తాకాడు.

నిలబడే వూదుకుంటూ టీ తాగుతోంది మల్లి.

నల్లగాఉన్నా కళగల మొహంమల్లిది. మాంచి పుష్టిగా వుంటుంది.

తెల్లటి పళ్ళు.... మెళ్ళో వెలిసిపోయిన రోల్డుగోల్డు నెక్లెసు చెవులకి కమ్మల స్థానంలో పూచిక పుల్లలు.

మల్లి పని మనిషి గత మూడేళ్ళుగా ప్రసాదు వాళ్ళింట్లో పనిచేస్తోంది.

రెండేళ్ళపాటు అసలు మల్లిని పట్టించుకో లేదు ప్రసాద్. గానీ నాలుగునెల్లక్రితం అంటే మల్లి పెద్ద మనిషైనప్పట్నించీ.... మల్లి శరీరం లోని మార్పులు రోజూ గమనిస్తూనే వున్నాడు.

ఆఫ్టరాల్ పనిమనిషి.... చూద్దాం! అను కున్నాడెప్పుడో.

ఇన్నాళ్ళకి అవకాశం దొరికింది. పోనివ్వ కూడదు అనుకున్నాడు.

మల్లి టీ తాగడం అయిపోయింది. గ్లాసు తీసుకుని కిందకు పోబోయింది.

"ఎక్కడికి?"

"గిలాస కడుక్కొస్త"

"అఖ్ఖర్లేదు.... రేపు కడుగుదువ్ గాని ... అవిగో అక్కడ పక్క బట్టలున్నాయ్ అవికాస్త దులిపి పక్కేసివెళ్ళు"

గ్లాసుకింద పెట్టి పక్క పర్దుతోంది.

వెనకనించి మల్లి రామప్పగుడిలోని నాగి నిలా అనిపించింది ప్రసాద్‌కి. నిగ్రహించు కోలేకపోయాడు

గబుక్కునవెళ్ళి వెనకనించి వాటేసు కున్నాడు.

మల్లి గట్టిగా అరిచింది.

వెంటనే నోరునొక్కాడు ప్రసాద్.

"ఉష్... అల్లరి చెయ్యకు....గట్టిగా కావ లించుకున్నాడు. గింజుకుంటోంది మల్లి.... బాబూ....వొదు....వొద్దు....బా...."

మరేంఫర్లేదు ...నీకు డబ్బిస్తా .... ఎంత కావాలన్నా .... ఎంతకావాలన్నా .... ఒక్క....



ముద్దు

"నన్నెంతో మంది ఆడవాళ్ళు ముద్దు పెట్టుకున్నారు. తెల్సా" గొప్పగా అన్నాడు శీను, వాసుతో.

"ఎలా?"ఆశ్చర్యంగా అడిగాడు వాసు

"ఏముంది, చిన్నప్పుడు నేను చాలా అందంగా వుండేవాడివి" అన్నాడు శీను.

-జి. వి. వి. సత్యనారాయణ (అత్తిలి)

ఒక్క....సారి...." ఆవేశంతో వూగి పోతున్నాడు.

పరుపు మీద పడేశాడు.

తల దిమ్మెక్కింది మల్లికి.

మల్లిమీద ఆకలేస్తోన్న సింహంలాదుకాడు ప్రసాద్.

మల్లి ఓ విధమైన మైకంలో పడింది.

మెల్లిగా పొత్తి కడుపు నొక్కాడు. తియ్యగా మూలిగింది మల్లి

బలవంతంగా కళ్ళు మూసుకుంది.

చెటుమీంచి టేబుల్ మీదకి పిల్లిదూకింది. టేబుల్ కుదుపుకి ఫ్లాస్కుకిందపడి పగిలింది

* * *

అది శారద రాత్రి!

మెల్లిగా ఎవరో బుగ్గమీద చిటికేసినట్టయి కళ్ళువిప్పిచూసింది శారద

వెన్నెల్లో అంతకన్నా తెల్లగా నవ్వుతో సుభాష్

కిందకిరా అన్నట్టు సైగచేసి వెళ్ళిపోయాడు సుభాష్


పక్కమీంచి లేస్తోంటే గాజులు గలగల మన్నాయ్.... మెల్లిగా పరికిణీ ఎత్తిపట్టుకుని తల్లిమీదనించి అడుగుతీసిఅడుగు వేసుకుంటూ మెట్లుదిగి కిందకొచ్చింది.

సుభాష్ తలుపుదగ్గరనిలబడ్డాడు

లోపలికిరా.... గొంతుతగ్గించి అన్నాడు

ఎందుకూ? అంతకన్నా తక్కువస్వరంలో అంది.

చెయ్యిపట్టుకుని లోపలికిలాగి మెల్లిగగొళ్లెం



చింత !

ఓ ప్రముఖ దినపత్రిక 'స్వర్గస్థులు' అన్న శీర్షికక్రింద ఆ రోజు చనిపోయిన ప్రముఖుల పేర్లు ప్రచురిస్తూ వుంటుంది.

ఓరోజు ఆ పత్రికలో ఇలావుంది.

"ఈ రోజు ఎవరూ చనిపోలేదని తెలియజెయ్యడానికి చింతిస్తున్నాము"

కె. గోపాలకృష్ణగుప్త (ఆత్మకూరు)

పెట్టాడు.

బిత్తరపోయింది శారద.

"నేను రేపు వెళ్ళిపోతున్నాను" గంభీరంగా అన్నాడు.

ఆశ్చర్యపోయింది శారద

అవును.... మళ్ళీ ఎప్పుడొస్తానో.... హైద్రాబాదులో ఏదో వుద్యోగంవుందీ రమ్మనిరాశాడు మా అన్నయ్య

సుభాష్!.... అప్రయత్నంగా కళ్ళలో నీళ్ళు తిరిగాయ్ శారదకి

"అవును శారదా!.... అందుకే నీకు చెప్పి పోదామని పొద్దున్నించీ ప్రయత్నిస్తున్నా.... నువ్వేమో పేరంటగాడవల్లోవడీ...."

"మళ్ళీ ఎప్పుడొస్తారు" బేలగా అడిగింది

"ఛ ఏడుస్తున్నావా ... పిచ్చిదానా అంటూ వొచ్చి పక్కనకూర్చున్నాడు

శారద కళ్ళవెంట బొటబొటా నీళ్ళుకారుతున్నాయి

ఆప్యాయంగా కళ్ళుతుడిచాడు సుభాష్

"నేను నిన్నుతప్ప ఎవర్నీ...." సుభాష్ భుజంమీద తలపెట్టింది శారద

"నేను మాత్రం.... నువ్వు లేకుండా...." తలనిమిరాడు.

"అవునూ...... మనసంగతి మావాళ్ళకి చెప్పెయ్యకూడదూ" అంది కళ్ళుతుడుచుకుంటూ

"ఇప్పుడుకాదు .. వుజ్జోగం వొచ్చాక...."

తలెత్తి సుభాష్‌కళ్ళలోకిచూస్తూ "నిజంగా" అంది

సుభాష్ రెండుచేతులూ శారద మెడచుటూ వేసి దగ్గరికిలాక్కున్నాడు.

"మరి చివరిసారిగా...."

నాలుగు పెదాలూ కలిశాయ్ .. అమృతం ధారలుకడ్తోంది

సుభాష్ శారదా వాళ్ళ పక్క వాటాలో ఉంటాడు ముసలితల్లితో.

శారద నాన్నగారు స్టేట్ గవర్నమెంటులో గుమాస్తా . శారదే పెదపిల్ల ఇంకా శారదకి ఒక చెల్లెలూ ముగురు తమ్ముళ్లు ఉన్నారు

ప్రస్తుతం శారదతల్లి నాలుగో నెల.

పెళ్ళీడు వొచ్చింది పెద్దదానికి సంబంధాలు వెతకండి అని మూడేళ్ళనించీ పోరులోంచి అన్నపూర్ణమ్మ

పాపం మాధవరావుగారు కూడా మూడేళ్ళ మటీ వెతుకుతోనే వున్నారు నీ కనీసం పది వేలేనేలేందే పదో క్లాసు పిల్లని ఎవరు చేసుకుంటారు

అన్నపూర్ణమ్మకి అనారోగ్యం అనడంచేత శారద పదో క్లాసులో చదువు ఆపేసింది అప్పట్నించీ ఇంటిపనీ వంటపనీ చూస్తూ అప్పుడప్పుడూ సంగీతం క్లాసులకి వెళ్తోంది

శారద చాలా బాగా పాడుతుంది.

సంగీతంవిని కట్నంలేకుండా చేసుకునే మొగాడేడీ,

అన్నాళ్ళకితమే సుభాష్ తల్లితో శారదా వాళ్ళ పక్క వాటాలోకి దిగాడు

అతను బి కామ్ ప్యాసయ్యి యాదాదయింది.

ఓరోజు తువాలు కట్టుకొని నూతి దగర స్నానం చేస్తున్నాడు సుభాష్

తలంతా సబ్బు పటించుకున్నాడు. చేతిలోంచి సబ్బుబిళ్ళ జారి నూతి పళ్ళెం అవతల పడింది

మెల్లిగా తాకుతుంటూ వెతుక్కుంటున్నాడు

నీళ్ళుతోడ్డానికి బిందెలో బావివేపుకొచ్చిన శారద ఈ దృశ్యంచూసి గలగలా నవ్వింది

"ఏమండోయ్!.... ఆ సబ్బేదో తీసిచ్చి నవ్వండి ..." అన్నాడు శారద సబ్బు తీసి అతని చేతిలో పెట్టింది. శారద చేతికికూడా సబ్బు నురుగ అంటింది.

సుభాష్ గబగబా రెండు చెంబులు నెత్తిన దిమ్మరించుకున్నాడు. కళ్ళు తెరిచిచూశాడు....

శారద వెళ్ళిపోబోయింది....

"అదేమిటండీ .... ఇలా ఇవ్వండి నేను తోడిస్తా...." అంటూ బాల్టీ బావిలో పారేశాడు

"అబ్బే.... వొద్దండీ నేను తోడుకుంటా"

"ఏంపరవాలేదండీ గట్రావేమిటి .... ఫర్వాలేదు.... నేనూ స్నానంచేశాను" అంటూ బలవంతాన బిందె లాక్కుని నింపేశాడు.

సుభాష్ ఛాతీమీద వెంట్రుకల మధ్య నీటి బిందువులు ముత్యాలా మెరుస్తున్నాయ్....

అలాగే చూస్తూ ఉండిపోయింది శారద.

వయసొచ్చిన ఆడపిల్ల తనకేసి అలా తదేకంగా చూడ్డం సుభాష్‌కి ఎందుకో ఒక్కక్షణం సిగ్గనిపించింది.

"ఏమండోయ్"

కంగారుపడి చట్టుకున బిందె చంకనెత్తుకుని తలొంచుకుని చకచకా వెళ్ళిపోయింది శారద.

తెల్లటిపళ్ళు.... నల్లటికళ్ళూ.... మెరిసే ముక్కుపుడకా.... అమాయకమైన చూపులూ.

శారద వెళ్తోన్నవేపేచూస్తూ ఏవో ఊహల్లో తేలిపోతూ.... బకెటూసబ్బూ తీసుకుని లోపలికొచ్చేశాడు సుభాష్.




ఇదీ తొలి పరిచయం

తర్వాత ఓమాటు శారద గుడికెళ్తోందని తెలిసి తనూ వెళ్ళాడు వెనక్కాలే.

ప్రదక్షిణాలయ్యాక అకస్మాత్తుగా సుభాష్‌ని చూసి ఆశ్చర్యపోయింది శారద.

సుభాష్ చిన్నపిల్లాడిలా నవ్వాడు.

"ఊఁ.... అయితే మీరూ గుళ్ళకొస్తుంటా రన్నమాట"

"వూఁ.... నేనూ దేవీభక్తుణ్ణి"

"కనకాంబరాలు గాలినంత మెల్లిగా నవ్వింది శారద" ఇది ఆంజనేయులవారి గుడి పరమ బ్రహ్మచారిని పట్టుకుని దేవంటారేవిటి"

"అదేవిటండీ ఇక్కడ దేవిలేదూ"

"ఏదీ"

భలేవారే.... శారదంటే ఎవరూ ?.... సాక్షాత్తూ వాగ్దేవి....

శారద బుగ్గలు ఎరుపెక్కాయ్ !

గుళ్ళో గంటలు గణగణా మ్రోగాయ్.

మారుతికి మంగళహారతి పడుతున్నాడు పూజారి.

శారదమనసులో ఏవేవో పాతస్మృతులు....

చెప్పలేని ఆనందం .. సుభాష్‌తో పెళ్ళయినట్టూ.... ఇద్దరూ మధుపర్కాలతో.... బుగ్గమీద పెళ్ళిబొట్టుతో.... కల్యాణతిలకంతో.... పారాణితో.... మంగళవాయిద్యాల మ్రోతతో

గట్టిగా పెదవికొరుక్కుంది శారద

శారద ముంగురులు సవరించాడు సుభాష్

శారద తృప్తిగా సుభాష్ నుదురుమీద ముద్దెట్టుకుంది.

* * *

బేబీకి నెల తప్పింది !

వర్మ బొంబాయికి చెక్కేశాడు.

బేబీ తండ్రి ఏమీ అనలేదు.

బేబీమాత్రం ఇంకావర్మనే 'లా' చేస్తున్నానని తండ్రితో గట్టిగా చెప్పింది.

"వాడు చేసింది లా గాదు కడుపు" అని కసురుకున్నాడు సుందరరావు మర్నాడే గుట్టు చప్పుడు కాకుండా అబార్షన్ జరిగింది బేబీకి. పదిహేను రోజుల్లో దద్దరిల్లి పోయేట్టు పెళ్ళి చేశాడు బేబీకి

పెళ్ళికొడుకు జర్మనీలో ఇంజనీరు.

ప్రస్తుతం బేబీ భర్తతో హనీమూన్‌కని పారిస్ కెళ్ళింది.

* * *

మర్నాడు ప్రసాద్ వాళ్ళింటిమీద మల్లి తండ్రి గూండాలతో దాడిచేశాడు మల్లిని చేసుకోకపోతే మక్కెలిరగ దంతాం అన్నారంతా.... గప్‌చిప్‌గా యాదగిరి గుట్టలో పెళ్ళి జరిగిపోయింది మల్లికీ ప్రసాద్‌కీ ....

సుబద్రమ్మ లోపల్లోపలే కుమిలిపోతోంది.

ఇప్పుడు మల్లి చక్కటి పటుచీరలు కట్టుకుంటోంది.

అన్నట్టు మల్లికిప్పుడు మూడోనెల.

* * *

సుభాష్ హైద్రాబాదెళ్ళిపోయాడు.

శారద అల్లా ఎదురు చూస్తుండగానే.... వేవిళ్ళు.... అంది లోకం.


అన్నపూర్ణమ్మ శారదను చితక్కొట్టేసింది.

మాధవరావుగారు తలెత్తుకోలేకపోతున్నారు

"ఎంత అప్రతిష్టా.... మనవంశంలో ఎన్నడన్నా విన్నామా" అన్నారు బంధువులు....

శారద కుళ్ళికుళ్ళి ఏడ్చింది ...

మూడోరోజు శారద శవం బావిలో తేలింది!



శాఖకార్యాలయాలు : ఆంధ్రప్రదేశ్ : 21-7-882, హైకోర్టు ఎదుట, హైదరాబాద్-500 002.
కర్ణాటక : 2 టి.వి.కె. అయ్యంగార్‌రోడ్, బెంగుళూర్.